సీఎం జగన్‌తోనే ప్రజలకు భవిష్యత్

- స్వార్థ ప్రయోజనాల కోసమే కొందరు పార్టీలు మారుతున్నారు
- ఐదేళ్లలో మహిళల గౌరవం పెంచాం
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


దాకమర్రిలో ఎన్నికల ప్రచారంలో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


అమనాంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : రాష్ట్ర ప్రజల భవిష్యత్ బాగుండాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన భీమిలి మండలం దాకమర్రి, అమనాం, బోడమెట్టపాలెం పంచాయతీ రామునాయుడుపేటలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో గత ఐదేళ్లలో దాకమర్రిలో రూ.26 కోట్లు, అమనాంలో రూ.11 కోట్ల సంక్షేమ పథకాలు వివక్షకు తావులేకుండా అమలు చేశామన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ దందాలు చేసేవారు, పెత్తందార్లు మాత్రమే టీడీపీ పేరుతో దోచుకోవడానికి వస్తున్నారన్నారు. గతంలో టీడీపీ అధికారంలో వుండగా దాకమర్రిలో 70 ఎకరాలు, 421 ఎకరాల నీలయమ్మసత్రం భూములు బినామీల పేరుతో దోచుకున్నారని ఆరోపించారు. మళ్లీ ఎన్నికలను అడ్డం పెట్టుకుని కోట్లు సంపాదించడానికి బూటకపు మాటలతో వస్తున్నారని ఆరోపించారు. జేబులు కొట్టే కొందరు నాయకులు పార్టీలు మారుతూ స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో వున్న నాలాంటి ఎమ్మెల్యే కావాలా..? ప్రజల ముఖం చూడని గంటా వంటి వ్యక్తులు కావాలో..? ప్రజలే తేల్చుకోవాలన్నారు.

జగన్ పాలనలో ప్రజలకు గౌరవం

రాష్ట్రంలో ప్రజలు గౌరవంతో బతుకుతున్నారంటే దానికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబు దుర్మార్గుడు కాబట్టే ప్రజలు బాగుంటే చూడలేక వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయవద్దని అడ్డుపడుతున్నారన్నారు. ఐదేళ్లలో రూ.8వేల కోట్ల పెన్షన్లు పంపిణీ చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని కొనియాడారు. ఆయన సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటమే కాకుండా విశాఖ నుంచి పరిపాలన చేయడం ద్వారా సామాన్యుల ఆస్తుల విలువ పెంచుతారన్నారు. టీడీపీ నాయకులకు కూడా సంక్షేమ పథకాలు అందించిన మంచి మనసున్న సీఎం జగన్ అని కొనియాడారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రజల కోసం 128 సార్లు బటన్ నొక్కారన్నారు. ఆయన కోసం రానున్న ఎన్నికల్లో రెండు సార్లు బటన్ నొక్కి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీలక్ష్మిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రజలంతా సుఖంగా జీవించాలంటే జగన్‌ను... కష్టాలు కావాలంటే చంద్రబాబును గెలిపించాలన్నారు. మహిళలకు రుణమాఫీ, సున్నా వడ్డీ పేరుతో చంద్రబాబు మోసం చేస్తే... 98 శాతం మంది మహిళలకు సంక్షేమ పథకాలు అందించి జగన్ గౌరవించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దంతులూరి ఉమాదేవి, చెల్లూరి పైడప్పడు, ముద్దాడ అప్పయ్యమ్మ, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్, జిల్లా కార్యదర్శి మద్దిల వెంకటరమణ, కొప్పల రమేష్, ముద్దాడ సూరప్పడు, పొట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, సమ్మిడి శ్రీనివాసరావు, జీరు మురళి, పూసర్ల ఎర్రయ్య, ముద్దార సూరప్పడు, అక్కరమాని రమణ, బొడ్డు దుర్గారావు, మల్లేటి మహేష్, హరి, చెల్లూరి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.


రామునాయుడుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


దివ్యాంగునితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


ఎన్నికల ప్రచారంలో ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ, జనసేన నాయకులు


పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సింహాచలం: జీవీఎంసీ 98వ వార్డు పరిధిలోని చాకిరేవుకొండ ప్రాంతానికి చెందిన వంద మంది టీడీపీ, జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. సీతమ్మధారలోని తన నివాసంలో భీమిలి ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని ముత్తంశెట్టి పిలుపునిచ్చారు. పార్టీలో టీడీపీ నాయకులు సత్తిబాబు, దేవుళ్లు, వాడపల్లి వెంకటరావు, హరిబాబు, జనసేన నుంచి తిరుపతి రెడ్డి, మాకిరెడ్డి, శివ చేరారు. 98వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహానరసింహం, నాయకులు లంక సత్తిబాబు, ఎస్.కృష్ణ, ఎస్.అప్పారావు, బోర లక్ష్మణరెడ్డి, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్యంపై విశ్వాసానికి ప్రతీక ఈస్టర్

తగరపువలస: సత్యంపై విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపే మహిమాన్విత రోజునే ఈస్టర్ అంటారని చిట్టివలస లండన్ మిషన్ చర్చి పాస్టర్ రెవరెండ్ మోహన్‌కుమార్ కాటన్ తెలిపారు. ఆదివారం చిట్టివలస చర్చికి సంబంధించిన సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సమాధుల కమిటీ సభ్యులు పెనుమాక చార్లెస్, చిల్లా సుహాసిని, ప్రసాద్, కేరీ, సుధాకర్, జానీ, సైదమ్మ పాల్గొన్నారు. కొండపేట క్రిస్టియన్ శ్మశాన వాటికలోనూ సమాధులను సందర్శించారు.

క్లుప్తంగా

ముగ్గురు అమ్మవార్ల సన్నిధిలో మహా అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న అధికారులు

తగరపువలస : సంగివలస ముగ్గురు అమ్మవార్ల ఆలయంలో ఇటీవల ముగిసిన వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్నసమారాధన నిర్వహించారు. ఈవో బండారు ప్రసాద్ అన్నదానాన్ని ప్రారంభించగా సిబ్బంది కోరాడ శ్రీను, తాటికొండ రాంబాబు, అర్చకులు నరసింహమూర్తి, ఏడిద రామకృష్ణ, నాగేశ్వరరావు సహకారం అందించారు. ఆరు వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు.

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి


అమ్మవార్లకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు తిమ్మాపురంలో గల శ్రీ ఎర్నిమాంబ, పోలేరమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరలా సంక్షేమ పాలన కావాలనుకుంటే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. స్థానికులు తమకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యే శ్రీనివాసరావును కోరారు. త్వరలో అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు, నాయకులు అమర్‌నాథ్, నల్లబాబు, చిన్నారావు, బాడిదబోయిన రాములప్పడు, కోన సింహాచలం, అచ్చారావు పాల్గొన్నారు.

220 మందికి వస్త్రదానం


వస్త్రదానం చేస్తున్న గురునాథగుప్త

భీమునిపట్నం : భీమిలిలోని భ్రమరాంబికా సమేత చోడేశ్వరస్వామి, బాల త్రిపుర సుందరి సమేత చంద్రశేఖర స్వామి ఆలయాల వద్ద ధ్వజ స్తంభాల ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా ఆదివారం బ్రాహ్మణ దంపతులకు వస్త్రదానం చేశారు. తొలుత ప్రధాన దేవతాంగ హోమాలు, మంటపార్చన, గోపూజ, గోదానం, లక్ష కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం కార్యక్రమ నిర్వహణ దాత గుగ్గిళ్ల గురునాథ గుప్త దంపతులు ఇక్కడకు వచ్చిన 220 మంది బ్రాహ్మణ దంపతులకు వస్త్రదానం చేశారు. అలాగే వారికి ప్రత్యేక ప్రసాదం అందించారు. రొంపిచర్ల సింగరాచార్యులు, అడిదం కిశోర్, సుసరాపు మాధవ శాస్త్రి, సూర్యనారాయణమూర్తి, అంజనీకుమార్, సూర్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనస్తాపంతో ఒకరు ఆత్మహత్య

తగరపువలస : ఆనందపురం మండలం గంభీరం పంచాయతీకి చెందిన దల్లి నారాయణ రెడ్డి అనే వ్యక్తి ఆదివారం ఇంట్లో బెడ్‌షీట్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆనందపురం సీఐ టీవీ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం... నారాయణరెడ్డికి భార్య భార్గవి, ముగ్గురు పిల్లలు వున్నారు. రెండేళ్లుగా భార్యతో మనస్పర్థలు కారణంగా ఒక కుమారుడితో కలిసి సమీపంలోని యాతపేటలో నారాయణ రెడ్డి వుంటున్నాడు. ఇద్దరు పిల్లలతో భార్గవి పుట్టింటిలో వుంటుంది. నారాయణరెడ్డి నగరంలోని జూ పార్కులో బ్యాటరీ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య, పిల్లలు దూరంగా వుండడంతో మనస్తాపానికి గురై తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి లీలావతి ఆనందపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ సంతోష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పనిని ప్రేమించే వారికి అందులోనే విశ్రాంతి

ఆర్‌జేడీ విజయభాస్కర్


రాజబాబు దంపతులను సత్కరిస్తున్న ఆర్‌జేడీ విజయభాస్కర్, డీఈవో చంద్రకళ, తదితరులు

మధురవాడ : పనిని ప్రేమించే వారికి అందులోనే విశ్రాంతి దొరుకుతుందని పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ కె.విజయభాస్కర్ అన్నారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొల్లేటి రాజబాబు ఉద్యోగ విరమణ సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు భార్య సూర్యవరలక్ష్మిని విజయభాస్కర్, డీఈవో ఎల్.చంద్రకళ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోనే పెద్దదైన చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో రాజబాబు కృషి మరువలేనిదన్నారు. 12 ఏళ్లపాటు ఇక్కడ పనిచేసి పాఠశాల అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఆయన సేవలు ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శం కావాలన్నారు. పీడీ రాము, మాజీ పోలీసు అధికారి టీఎస్ఆర్ ప్రసాద్, సునీల్ మహంతి, భీమిలి ఎంఈవో జయప్రద, ఉపాధ్యాయ సంఘాలు నాయకులు, ప్రధానోపాధ్యాయులు సన్యాసిరావు, హనుమంతురావు, సత్యారావు, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మీనా, పిళ్లా సూరిబాబు, జ్యోతిష్, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ


కొండపేట నుంచి ర్యాలీలో చర్చి సభ్యులు

తగరపువలస : జీవీఎంసీ ఒకటో వార్డు కొండపేట జీవం గల దేవుని సంఘం ఆధ్వర్యంలో ఈస్టర్ సందర్భంగా ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ పి.ఇ.ఆంథోని, రూత్ ఆంథోని ఆధ్వర్యంలో 1200 మంది క్రిస్టియన్లు ప్రార్థనలు చేశారు. అనంతరం జెండాలు, ప్లకార్డులు పట్టుకుని కొండపేట నుంచి ప్రారంభమై తగరపువలస, చిట్టివలసలో ర్యాలీ నిర్వహించారు. చివరగా చిట్టివలస బంతాట మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరంతా పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నేడు

పద్మనాభం : రెడ్డిపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు చెప్పారు. ప్రచారానికి వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విచ్చేయనున్నారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

ఓటు వేయడం అందరి బాధ్యత


జీవీఎంసీ 3వ వార్డులో పోలింగ్ బూత్ వద్ద అవగాహన కల్పిస్తున్న బీఎల్‌వోలు


పద్మనాభం పోలింగ్ స్టేషన్ వద్ద అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ వెంకటరావు

భీమునిపట్నం: జీవీఎంసీ 3వ వార్డు పరిధిలో నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.భాస్కరరెడ్డి ఆదేశాల మేరకు 'మన పోలింగ్ బూత్ – మన ఓటు' అన్న అంశంపై ఆదివారం అవగాహన కల్పించారు. వార్డు పరిధిలోని పోలింగ్ బూత్‌ల వద్ద బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వో) ఓటర్లకు పోలింగ్ రోజున కల్పించే సదుపాయాలపై వివరించారు. తాగునీరు, దివ్యాంగులకు కల్పిస్తున్న సదుపాయాలు వివరించారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయడం తమ బాధ్యతగా భావించాలని, ఆ మేరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వచ్చి ఓట్లు వేయాలని సూచించారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

పద్మనాభం: ఓటర్లు అందరూ మే 13న జరగనున్న ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ ఎస్.వెంకటరావు కోరారు. మండలంలోని 45 పోలింగ్ స్టేషన్ల వద్ద ఆదివారం మన బూత్ – మన ఓటుపై అవగాహన కల్పించారు. పద్మనాభం పోలింగ్ స్టేషన్ వద్ద తహసీల్దార్ ఎస్.వెంకటరావు మాట్లాడుతూ ఓటర్లు తప్పనిసరిగా ఓటు వేయాలని సూచించారు. అనంతరం అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

తగరపువలస : మన పోలింగ్ బూత్ – మన ఓటు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆనందపురం మండలం ముచ్చర్లలో బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లు ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటు నమోదు సంఖ్య, పోలింగ్ కేంద్రం చిరునామాపై వివరించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఓటింగ్ శాతం పెరగడానికి ఓటర్లంతా సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఇంటింటా ప్రచారం


పీఎం పాలెం ఎల్ఐజీ క్వార్టర్స్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పీఎం పాలెం : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్న ఆలోచనలో మెజారిటీ ప్రజలు వున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సాయంత్రం జీవీఎంసీ 6వ వార్డులోని పీఎం పాలెం ఆఖరు బస్టాప్ ఎల్ఐజీ క్వార్టర్స్‌లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమిలి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించడానికి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు గాదె రోశిరెడ్డి, 6వ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, మహిళా అధ్యక్షురాలు కె.వరలక్ష్మి, పోతిన యల్లాజీ, జామి శివకుమార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన


శిల్పారామంలో కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారులు

పీఎం పాలెం: వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శిల్పారామం కళావేదికపై ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆద్యంతం అలరించింది. నగరానికి చెందిన నవ్య డ్యాన్స్ అకాడమీలో శిక్షణ పొందిన కళాకారులు కూచిపూడి నృత్యం అద్భుతంగా చేశారు. కళాకారులు జ్యోషి, పద్మావతి, లావణ్య, అంజలి, శృతి, కుసుమ, మేఘన, జ్యోషిత, వర్షిత, చంద్రిక నృత్యం చేయగా నవ్య నృత్య దర్శకత్వం వహించారు.

ఐటీ సెజ్ జంక్షన్‌లో హైమాస్ట్ వెలుగులు


హైమాస్ట్ లైట్ల వెలుగుల్లో మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్

మధురవాడ : నగరంలోని మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్‌లో అధికార యంత్రాంగం ఇటీవల హైమాస్ట్, రింగ్ లైట్లు ఏర్పాటు చేయడంతో జంక్షన్ విద్యుత్ కాంతులతో వెలిగిపోతోంది. కొంతకాలం క్రితం ఇక్కడ రింగ్ లైట్‌తోపాటు, కనీసం వీధిలైట్లు కూడా సక్రమంగా వెలగక అంధకారం అలుముకుని ఉండేది. స్థానికులు, ఐటీ సెజ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో ఇక్కడ తరచూ దొంగతనాలు కూడా జరిగేవి. పలు ఫిర్యాదులు కూడా పోలీసులకు అందాయి. ఈ ప్రాంతం పలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా వుండేది. ఈ విషయంపై సాక్షి పత్రికలో వార్తలు కూడా ప్రచురితమయ్యాయి. స్పందించిన అధికారులు జంక్షన్‌తో పాటు, ప్రధాన రోడ్లలో లైటింగ్ ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు, ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గరుడ వాహనంపై సింహాచలేశుడు


గరుడవాహనంపై తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న సుదర్శన నారసింహ మహా యజ్ఞంలో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామికి గరుడ వాహనంపై తిరువీధి వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సమూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవిలను ముస్తాబుచేసి గరుడ వాహనంపై అధిష్టంపజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి ఘనంగా నిర్వహించారు. స్వామిని దర్శించుకుని భక్తులు పులకించిపోయారు. నృత్య కళాకారులు స్వామికి స్వాగతం పలికారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైఎస్సార్ సీపీ పాలనలోనే పేదలకు న్యాయం


4వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కొండబాబు, నాయకులు


జీవీఎంసీ 5వ వార్డు వైఎస్సార్ కాలనీలో కరపత్రం అందజేస్తున్న పోతిన హనుమంతురావు

మధురవాడ : నిత్యం ప్రజా సంక్షేమం కోసం తపించే నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే పేదలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. జీవీఎంసీ 5వ వార్డు వైఎస్సార్ కాలనీ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన హనుమంతురావు, 7వ వార్డు టైలర్స్ కాలనీలో ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ కూటమి పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు.

- 5వ వార్డు మధురవాడ జేఎన్ఎన్‌యూఆర్ఎమ్ వైఎస్సార్ కాలనీ పరిసర ప్రాంతాల్లో పోతిన సురేష్‌కుమార్, బండారు శివలక్ష్మి, వంకర అప్పారావు, గణేష్, రాజాంనాయుడు, కొండమ్మ, రాధ, అప్పలరాజు, ఎల్లారెడ్డి, నర్సింగరావు, ఎర్రన్న, నాగేశ్వరరావు, రమణ ప్రచారం చేశారు.
- 7వ వార్డు మధురవాడ పీహెచ్‌సీ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పసుపులేటి గోపి, బెల్లాపు పాపారావు, బంగారు ప్రకాశ్, శ్రీదేవి, తమ్మినేని వరలక్ష్మి, జగ్గపిల్లి సాయి, ఉప్పాడ శివారెడ్డి, వట్టికుల నాగమ్మ, ప్రభ, భారతి, ఉమ, దత్తి వాసు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్ సీపీ ప్రచారం

కొమ్మాది : జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడ పరిధి చుక్కవానిపాలెం, పుక్కళ్లపాలెంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. మరలా రాష్ట్రంలో ఇదే పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని స్థానికులను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పాల రమణారెడ్డి, నాయకులు చొక్కా పాపయ్య, ఎం.పెంటారావు, వాసుపల్లి అప్పలరాజు, వి.సీతయ్య, మేరుగు చిన్నారావు, అప్పలరాజు, బాడిదబోయిన రాములప్పడు, శ్రీనివాస్, హరి, ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావును, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ భీమిలి జోన్ రెండో వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు నమ్మివానిపేటలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమలో వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరరెడ్డి, అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, శీరపు శ్రీరాములు, నమ్మి మాధవ, గడిదీసు సూరిబాబు, చిల్ల సూర్యనారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ సరగడ నాగిరెడ్డి, చిల్ల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


నమ్మివానిపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


టైలర్స్ కాలనీలో ప్రచారంలో పోతిన శ్రీనివాసరావు, తదితరులు